# <u>International Human Right's Day Celebrations at Dravidian University on 10th December 2019</u>

## <u>ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సభ</u>

తేది:10.12.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సభను శ్రీ కందుకూరి వీరేశలింగం సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపాధ్యఓఉలు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... మానవ హక్కులు అనేవి ప్రతి ఇంట్లో తల్లిదండ్రుల నుంచి మొదలవ్వాలన్నారు. పిల్లలు పెరిగి పెద్దైన తరువాత వారి తల్లిదండ్రులకు విలువనిస్తూ, పెద్ద వారి హక్కులను కాపాడాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులందరూ మానవ హక్కుల గురించి అవగాహన కలిగివుండాలన్నారు.

ప్రధాన వక్త, లీగల్ అడ్వైజర్ శ్రీ కె.రవీంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ... 1948, డిసెంబరు 10వ తేదీ నుంచి మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఐక్యరాజ్య సమితి యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (యుడిహెచ్ఆర్)ను ఇదే తేదీన ఆమోదించిందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 10వ తేదీని మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం డిక్లరేషన్‌లో గల వివిధ ఆర్టికల్స్ గురించి వాటిలో వుండే విషయాల గురించి చర్చించారు. వాటిలో ప్రధానంగా వ్యక్తి పుట్టుక నుంచి, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వము, సంఘంలో మెలగాల్సిన విధానం, వివాహ వ్యవస్థ, స్త్రీ హక్కులు, కుటుంబ వ్యవస్థ, స్త్రీ సమస్యలు, వాటి పరిష్కారాలు, స్త్రీలకు సమాన వేతనము లాంటి వివిధ అంశాలను చర్చించారు.

ఈ సభను ద్రావిడ విశ్వవిద్యాలయ ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.జయలలిత, డిప్యూటీ కోఆర్డినేటర్ డా.హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో పీఠాధిపతులు, శాఖాధ్యక్షులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam-517426, A.P.
International Human Right's Day Celebrations
Chief Guest
Prof.G.Lokanadha Reddy
Hon'ble vice-Chancellor, Dravidian University, Kuppam
Guest of Honor
Prof.T.Anuradha
Registrar, Dravidian University, Kuppam
Guest of Eminence
K.S.Ravindra Prasad
Legal Advisor, Kolar
Venue : K.V.P.Auditorium
Date & Time : 10th Dec 2019 : 2.30 pm
All Employees, Research Scholars and Students are Invited


DRAVIDIAN UNIVERSIT
Srinivasavanam, Kuppam-517426, A.P.
International Human Right's Day C
Chief Guest
Prof.G.Lokanadha Reddy
Hon'ble vice-Chancellor, Dravidian University, Kuppam
Guest of Eminence
K.S.Ravindra Prasad
Legal Advisor, Kolar
Venue : K.V.P.Auditorium
Date & Time : 10th Dec 2019 : 2.30 pm
All Employees, Research Scholars and Students are